# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.12.09.2017.**

## <u>కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివా దొంగిలించి డిక్కీలో ఉన్నటువంటి నగదును దొంగిలించి నిందితుల అరెస్టు</u>

***వారి వద్దనుండి రూ.1.50 లక్షల నగదు మరియు రూ.75 వేల విలువైన రెండు బైకుల స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సినిమాహాల్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ముగ్గురు నిందితులు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో నెహ్రూనగర్, డొంక రోడ్డు, సాయిబాబా గుడి దగ్గర ది.24.08.2017న మధ్యాహ్నం 1.30 గం॥ సమయంలో రోడ్డుపై ఉన్న ఒక యాక్టవా బండిని దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వీరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.1.50 లక్షల నగదు మరియు రూ.75 వేల విలువైన రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, పాత రాజ రాజేశ్వరీపేటకు చెందిన <u>**(1) కేశిరెడ్డి నాగరాజు అలియాస్ దొర (22 సం॥) ఏలూరు, కొత్తపేటకు చెందిన (2) కొమ్మూరి శ్రీనివాస్ (25 సం॥) మరియు విజయవాడ పాత రాజరాజేశ్వరీపేటకు చెందిన 16 సం॥ జువనైల్**</u> ముగ్గురు దగ్గర భంధువులు. ముగ్గురు రైతుబజార్ వద్ద గ్యాస్ కంపెనీలో పనిచేస్తారు. తమ యజమాని కూరగాయల డైలీ హోల్‌సేల్ వ్యాపారం నిమిత్తం ఎక్కువ మొత్తంలో అతని యాక్టివా బండి డిక్కిలో నగదు పెడతాడని గమనించిన ముగ్గురు నిందితులు ముందస్థు పథకం ప్రకారం యాక్టివా స్కూటర్‌ను ముగ్గురు కలసి ది.24.08.2017న మధ్యాహ్నం 1.30 గం॥ల సమయంలో దొంగిలించి, అందులో ఉన్న రూ.3 లక్షల నగదును దొంగిలించినట్లు వెల్లడైంది.

ఈ నేపథ్యంలో ది.11.09.2017న సిసియస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో నిందితులైన కేశిరెడ్డి నాగరాజు మరియు కొమ్మూరి శ్రీనివాస్‌లను సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి సినిమా థియేటర్ల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.1.50 లక్షల నగదును మరియు నేరం చేయడానికి ఉపయోగించిన మరియు నేరంలో దొంగిలించిన రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది. దొంగిలించిన డబ్బుతో నిందితులు జల్సాలు చేసినట్లు తెలిసినది.

-- xx --